ధ్యానం ద్వారా మనో శుద్ధి

షాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : నిత్యజీవితంలో ప్రతిరోజు ధ్యానం చేయడం ద్వారా మనస్సు, బుద్ధి,శుద్ధి జరుగుతుందని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటి ధ్యాన ప్రచారకర్తలు బంగ్లా ఆంజనేయులురెడ్డి రామ్మోహన్ తెలిపారు. స్నానం ద్వారా శరీర శుద్ధి జరిగితే ధ్యానం ద్వారా సమస్యలతో సతమతమై అల్లాడుతున్న, ఒత్తిడికి గురయ్యే మనసు శాంతిపడుతుందన్నారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడ, తాళ్లపల్లి, తిమ్మారెడ్డిగూడ, ఎర్రవల్లి, ఎంకమ్మగూడ గ్రామాల్లో ప్రజలకు ధ్యానంపై అవగాహన కల్పించారు. క్యాన్సర్ గుండె జబ్బులు కిడ్నీ సంబంధిత బీపీ లాంటి వ్యాధులు కూడా ధ్యానం ద్వారా తగ్గుతాయన్నారు. శరీరంలో ప్రస్తుతం ఉన్న వ్యాధులు తొలగిపోయి భవిష్యత్తులో వ్యా ధులు రాకుండా ధ్యానం నివారిస్తుందన్నారు. ధ్యానం ద్వారా నాడీ మండల శుద్ధి జరుగుతుం దన్నారు. ధ్యానం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ధ్యానం ద్వారా పొందిన లాభాలు అందరూ పొందాలన్నారు. ఈధ్యానప్రచార కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు బాలకృష్ణా రెడ్డి, నవీన్, శ్రీనివాస్, రవినాయక్, శ్రీనివాస్, యాద య్య, శైలజ, వెంకటలక్ష్మి, రాధ, సుభద్ర, స్వప్న తదితరులు ఉన్నారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం : కలెక్టర్

వికారాబాద్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ వికారాబాద్ జిల్లా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ యందు 1వ తరగతిలో ప్రవేశం కోసం అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వికారా బాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వికారాబాద్ జిల్లాకు చెంది నవారై ఉండాలని,మరియు ఒక కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే అవకాశం కల్పించడం జరుగు తుందని తెలియజేశారు. జిల్లాకు మొత్తం 02 సీట్లు కేటాయించడం జరిగిందని, గ్రామీణ ప్రాంత షెడ్యు ల్డ్ కులాల కుటుంబాల వారి వార్షిక ఆదాయం 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం 2.00 లక్షలకు మించకుండా ఉండాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు 01.06.2017 నుండి 31.05.2018 మధ్యన జన్మించిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ధరఖాస్తు ఫారాలు జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ ఫ్రెండ్స్-10 కలెక్టరేట్ కార్యాల యంలో పొందగలరు. పూర్తి చేయబడిన నిర్దేశిత ధరఖాస్తు ఫారంకు కులము, ఆదాయం, పుట్టిన తేది మరియు ఆధార్ దృవపత్రములు జాతచేసి మే,1 సమర్పించాలన్నారు.

దేశం చూపు తెలంగాణ వైపు చూస్తుంది

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

షాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :
దేశం చూపు తెలంగాణ వైపు చూస్తుందని పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణ అభివృద్ధి, నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయా కర్‌రావు తెలిపారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని తిమ్మా రెడ్డిగూడ నుండి పామెన వరకు రూ.5కోట్లతో రోడ్డుతో పాటు బ్రిడ్జి నిర్మాణ పనులకు జడ్పీచైర్‌పర్సన్ అనితారెడ్డి, చేవెళ్ల ఎంపీ రంజి త్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్, ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసం దర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ దేశవ్యాప్తంగా విస్తరిస్తుందన్నారు.రూ.లక్షల కోట్లు అప్పు తెచ్చిన బీజేపీ ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. దేశం లో ఏ రాష్ట్రంలోనిలేనివిధంగా ప్రతి ఇంటికి నీటికి ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా వ్యవసాయ రంగానికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వంపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చేసే విమర్శ లను ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఎవరి స్థాయిలో వారు తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నా యని, అనేక రాష్ట్రాల్లో వాటిని అమలు చేసుకుంటున్నారన్నారు. అ లాంటి నాయకుడు దేశానికి అవసరమన్నారు. ప్రభుత్వ పథకాలను ఇంటిం టికి తీసుకెళ్లి నాయకులు, కార్యకర్తలు వివరించాలన్నారు. చేవెళ్ల

మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ తెలంగాణలో అమల వుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీకి చెందిన నాయ కులను ప్రజ లు నిలదీయాలన్నారు. దేశ ప్రజలంతా కేసీఆర్ నాయ కత్వా న్ని కోరుకుంటున్నారన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని కేంద్రం లోని మోడీ సర్కార్ అడ్డుకుంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళా సాధికారత చేకూరిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో పథకాలు చేపట్టిందన్నారు. పుట్టిన బిడ్డ నుంచి చనిపోయిన వారి వరకు ఎన్నో పథకాల ద్వారా లబ్ధి చేకూర్చుతుం దన్నారు. బీఆర్ఎస్ పార్టీపాలనలో సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ.... అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిం చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించా లన్నారు. బేధాభిప్రాయాలతో ఇప్పటి వరకు దూరంగా ఉన్న వారిని సైతం కలుపుకుని ముందుకు సాగాలని సూచించారు. షాబాద్ ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డి, మొయినా బాద్ జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గూడూరు నర్సింగ్‌రావు, సహకార సంఘం చైర్మెన్ శేఖర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ మద్దూర్ మల్లేష్, రంగారెడ్డి జిల్లా లీగల్ అడ్వైజర్ పీసరి సతీష్‌రెడ్డి, మాజీ చైర్మెన్లు వెంకటయ్య, నక్క శ్రీనివాస్‌గౌడ్, సర్పం చ్ శకుంతల, ఎంపీటీసీ సునీత, మాజీ ఎంపీటీసీ పాండు పాల్గొన్నారు.

చేగూరుకు వన్నెతెచ్చిన బృహత్‌పల్లె ప్రకృతివనం

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక అవార్డు సొంతం

మంత్రి చేతులమీదుగా అవార్డు అందుకున్న సర్పంచ్

మంత్రి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డును అందుకుంటున్న సర్పంచ్ మమిళ్ల సంతోషివితల్ తదితరులు

నదిగామ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బృహత్ పల్లె ప్రకృతి వనం రాష్ట్ర అవార్డును దక్కించుకుంది. నందిగామ మండలం చేగూరు గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన బృహత్ పల్లె ప్రకృతి వనం సుమారు ఎన్మిది ఎకరాల స్థలంలో మొక్కలతో నిండి పచ్చదనంతో ఆరోగ్య వనాన్ని తలపిస్తుంది. 2023 సంవత్సరానికి గాను డిపార్ట్‌మెంట్ ఆఫ్ హార్టీకల్చర్ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లోని నాంపల్లి పబ్లిక్‌గార్డెన్‌లో రాష్ట్రమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ పల్లె రాజేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర హార్టీకల్చర్ డైరెక్టర్ హన్మంత్‌రావుల చేతులమీదుగా రాష్ట్ర అవార్డును చేగూరు సర్పంచ్ మమిళ్ల సంతోషివితల్, గ్రామ కార్యదర్శి వీనిక అందజేశారు. తమ గ్రామానికి రాష్ట్రప్రతి ష్టాత్మక మొదటి అవార్డు రావడం గర్వకారణమని, అవార్డు రావడానికి సహకరించిన, కృషి చేసిన గతంలో ఉన్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రదీప్‌జైన్, ఎమ్మెల్యే వై అంజ య్యయాదవ్, ఎంపిడీవో బాల్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పచ్చదనంతో పాటు ఆరోగ్యం పంచుతున్న బృహత్‌పల్లె ప్రకృతి వనంకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక మొదటి అవార్డు రావడం పట్ల చేగూరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బిఆర్ఎస్ పాలనలో గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కడ్తాల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : బిఆర్ఎస్ పాలనలో పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందు తున్నాయని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. ప్రజలకు పాల న సౌలభ్యం కోసం సిఎం కెసిఆర్ గిరిజన తండాలను,కొత్త గ్రామ పంచాయ తీలను, మండలాలను కొత్తగా ఏర్పాటు చేసి ప్రజలకు పాలన మరింత చేరువ చేశారని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో తన నివాసంలో విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి సమగ్ర అభివృద్ధికి కట్టు బడి పని చేస్తున్నానని కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు, నాయకులకు రుణపడి ఉండి కంఠములో ప్రాణమున్నంత వరకు బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తానని ఎమ్మె ల్యే జైపాల్ యాదవ్ అన్నారు. గిరిజన సమగ్ర అభివృద్ధి కోసం గిరిజన ప్రాంతాల్లో తండా లను కలుపుకుని కనీస మౌలిక అవసరాల కోసం 100 కోట్లతో తండాల రోడ్లను మండలాలకు విస్తరించి అభివృద్ధి చేశామని వారన్నారు. నూతనంగా ఏర్పాటైన 54 గిరిజన గ్రామ పంచాయతీలకు నూతన భవనాలను ఏర్పాటు చేసుకున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో ప్రజల అవసరాలు తీర్చే ప్రభుత్వం టిఆర్ఎస్ అన్నారు. సబ్బండ వర్గాలు ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్నారు. దేశంలో, ఏ రాష్ట్రం లో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విద్యా, వైద్యం, మన ఊరు, మనబడి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, వైకుంఠధా మం, రైతు వేదికలతో గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వారన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామంలో నిరంతరం సమీక్ష నిర్వహించి పలు అభివృద్ధి పనులు పూర్తి చేసి సమాజం మొత్తం బాగుపడే విధంగా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి కల్వకుర్తి నియోజక వర్గం ప్రజల రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.

బేగరి రాంచెంద్రయ్య గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలగంటి మధుసూదన్‌రెడ్డి

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమాకుల జంగయ్య

షాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :
బేగరి రాంచెంద్రయ్య గొప్ప వ్యక్తిత కలిగి అందరి మంచి కోరే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలగంటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేగరి రాంచెంద్రయ్య గత రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందడంతో ఆయన స్మారకార్థం ఏర్పాటు చేసుకున్న విగ్రహాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన బేగరి రాంచెంద్రయ్య పార్టీలకతీతంగా అందరికి సేవలు అందించారన్నారు. షాబాద్‌లో ఎవరికైన సాయం చేసేందుకు ముందు నిలిచి ఉండే గొప్పవ్యక్తిగా పేరు తెచ్చుకున్నాడన్నారు. అలాంటి వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని, పార్టీకి తీరని లోటుగా మిగిలిందన్నారు. ఆయన చేసిన సేవలు ఎల్లప్పుడు అందరికి గుర్తుంటాయన్నారు. ఈకార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీ కు మ్మరి చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లేష్, సీనియర్ నాయకులు మహ్మద్ కుదూస్, నరెడ్లగూడం జంగయ్య, గౌరీశ్వర్, చాగంటి శ్రీనివాస్, బేగరి శేఖర్, శ్రీకాంత్, నర్సింలు, విఠల్, మంగలి శేఖర్ తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసిన కుర్మిద్ద గ్రామ రైతులు

యాచారం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త మండల పరిధిలోని కురి మ్ద సింగారం గ్రామానికి చెందిన రైతులు ఫార్మా కంపెనీ, దేవాలయ భూముల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆదివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిఎస్ఐఐసి అధికారికి,తహసీల్దార్‌కు ఫోన్ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే రైతుల పక్షాన రైతులకు అండగా నిలిచి వారి పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మస్కు నర్సింహా, మోటే శ్రీశైలం, రాచర్ల వెంకటేశ్వర్లు, మంఖల దాసు, వరికుప్పల సుధాకర్, దండే మల్లేష్‌యాదవ్, గ్రామ రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి సమస్యను విన్నవిస్తున్న రైతులు

లక్ష్మీనృసింహస్వామి కళ్యాణం

కీసర,ఏప్రిల్ 16,ప్రభాతవార్తః శ్రీవీర్యాల లక్ష్మీనృసింహస్వామి పం చదశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణం ఆల య చైర్మన్ దంపతులు మల్లారపు లక్ష్మీనారాయణ దంపతులు అం గరంగ వైభవంగా ఆదివారం జరిపించారు.తెలంగాణ రాష్ట్ర ప్రిన్సి పల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ ఆనవాయితీ ప్రకారం ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ స్వా మివారి తలంబ్రాలు పట్టు వస్త్రాలు అందజేశారు.స్వామివారి కళ్యాణ మహోత్సవంలో భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.పంచదశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పూజల్లో భాగంగా ఉదయం 5 గంటలకు నిత్యవిధ కార్యక్రమాలు నవకలశ అభిషేకం నిత్య పూర్ణాహుతి, సాయంత్రం 5.30 గంటలకు సామూహిక శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణము,7.30 గంటలకు యజ్ఞ కార్యక్రమాలు,నిత్య పూర్ణాహుతి,తీర్థ ప్రసాద గోష్టి,ఉదయం,సాయంత్రం శ్రీ సుదర్శన నారసింహ్మ యాగం (హోమం) ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమా లు నిర్వహించడం జరిగింది.చీర్యాల లక్ష్మీనృసింహస్వా మి చారిట బుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల్లో మూడు రోజుల పాటు అన్నదానం కార్యక్రమం,ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లారపు ఇందిర,ఫౌండర్ ట్రస్టు మల్లారపు శ్రీ హరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనృసింహ్మ స్వామికి పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్

లక్ష్మీనృసింహ్మస్వామి కళ్యాణంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ దంపతులు

గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

షాద్‌నగర్, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త) :
గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని వీర్లపల్లి శంకర్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షు డిగా చేగూరి ప్రసాద్‌గౌడ్, ఉపాధ్య క్షుడిగా మంగలి శ్రీనివాస్, గడ్డమీది అనంతయ్య, మంగలి గోపాల్, ప్రధా న కార్యదర్శిగా ఎరుకలి ప్రశాంత్, సహాయ కార్యదర్శిగా చేగూరి నర్సిం లుగౌడ్, కోశాధికారిగా పార యాద య్య, కమిటీ సభ్యులుగా మంగళి నర్సింములు, పారా రామస్వామి, ఎరుకలి సత్తయ్య, మాదగిరి చెన్నయ్య, తదితరులు ఎన్నుకున్నా రు. పీసీసీ సభ్యుడు బాబర్‌కాన్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, బాదేపపల్లి సిద్ధార్థ, రాజుగౌడ్, బీసీ సెల్ ప్రసిడెంట్ బసప్ప, తుపాకుల శేఖర్, చించోడ్ మాజీ సర్పంచి అనంతం, రుస్తుం పెంటయ్య, అస్మత్ బాబా, లింగారం యాదయ్య, మల్లారెడ్డి, బుచ్చన్న పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

బోడుప్పల్, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త): అభివృద్ధి, సంక్షేమ పథకాలను రెండు కళ్లుగా భావించి కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు పోతుందని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. బిఆర్ఎస్ బోడుప్పల్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేల సంఖ్య లో హాజరైన కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక అబివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని వివరిం చారు. అదే విధంగా బోడుప్పల్‌లో రూ.10 కోట్ల వ్యయంతో రా చెరువు నుండి నల్ల చెరువు వరకు నాలాను అభివృద్ధి చేశామని తెలిపారు. దీంతో అనేక కాలనీల ప్రజలకు మేలు జరిగిందని అన్నారు. స్థానికంగా ఉన్న అనేక సమస్యలను బిఆర్ఎస్ ప్రభుత్వమే పరిష్కరిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ బోడుప్పల్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ బోడుప్పల్‌లో అనేక కాలనీల ప్రజలు ఎదుర్కొం టున్న వక్ఫ్‌బోర్డు సమస్యను కేసీఆర్, కేటీఆర్, మంత్రి మల్లారెడ్డి ద్వారా బిఆర్ఎస్ పార్టీ పరిష్కరిస్తుందని అన్నారు. అదే విధంగా 360 ఎకరాల దళితుల భూములను సమస్యను ల్యాండ్ పూలింగ్ ద్వారా ప్రభుత్వం పరిష్కరించే విధంగా పార్టీ తరపున కృషి చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని అన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్, దలితబంధు తదితర పథకాల ద్వారా అనేక మంది లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సురభి వాణీదేవి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మేయర్ బుచ్చిరెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమం

బోడుప్పల్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

లో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, కార్పోరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్‌గౌడ్, పద్మారెడ్డి, కాటపల్లి లతరాంచంద్రారెడ్డి, వెంకటేష్‌గౌడ్, మోదుగు లావణ్యశేఖర్‌రెడ్డి, బొమ్మకు బాలయ్య,కొత్త శ్రీవిద్యచ క్రపాణిగౌడ్, దానగల్ల అనిత యాదగిరి, పులకండ్ల హేమలతజంగారెడ్డి, జడిగె మహేందర్, రాసాల వెంకటేష్ యాదవ్ జక్కా పద్మరాములు, గుర్రాల వెంకటేష్ యాదవ్, బందారం అంజలి శ్రీధ రగౌడ్, చీరాల నర్సింహ్మ, నాయకులు మీసాల క్రిష్ణ, జడిగె రమేష్ యాదవ్, ఏను గు ప్రతాప్‌రెడ్డి, చంటి శ్రీనివాస్, బొమ్మకు విశ్వనాథ్, కీర్తన్‌రెడ్డి, ఉప్పరి విజయ్, మోతె రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమం, అభివృద్ధే సిఎం కేసిఆర్ ధ్యేయం

చెవేళ్ళ ఎంపి రంజిత్‌రెడ్డి

పెద్దేముల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: ప్రజాసంక్షేమం, అభివృద్ధే సిఎం కేసిఆర్ ధ్యేయమని వెవేళ్ళ పార్లమెంటు సభ్యులు రంజిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో నిర్వహించిన బిఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మెళనానికి యంపి రంజిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యంపి రంజిత్‌రెడ్డి మా ట్లాడుతూ ఎద్దు ఎడ్చిన వ్యవసాయం రాజ్యానికి మంచిది కాదని నమ్మిన సిఎం కేసిఆర్ రైతుల కోసం 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబందు, రైతుభీమా తదితర పథకాలను ప్రవేశపెట్టడం జరిగిం దని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కలుపుకొమ్మని ఆయా రాష్ట్రాల నుంచి డిమాండ్లు రావడంతో టిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీగా ఆవీర్భ వించిందని అన్నారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సిఎం కేసిఆర్ ముందుకు సాగుతున్నారని, సుస్థిరమైన పాలన అం దించడం బిఆర్ఎస్‌కే సాధ్యమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, సీనియర్ రాష్ట్ర నాయకులు పరియాద క్రిష్ణమూర్తి, విఠల్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రాజుగౌడ్, యం పిపి టి.అనురాధరమేష్, యంపీటీసీల ఫోరం అధ్యక్షులు వెంకటేష్ చారీ, మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, ఎఫ్ఎ స్సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్‌పార్టీ

యంపి, ఎమ్మెల్యేను గజమాలతో సన్మానిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలిభవన్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ఎంపిపి, సర్పంచ,ఎంపిటిసిలు,డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, నాయకులు తదితరులు

పద్మశాలి భవనాన్ని ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

శామీర్‌పేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త
అలియాబాద్ గ్రామంలో పద్మశాలి భవనంను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి ప్రారంభించారు. ఆదివారం ఉదయం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో పద్మశాలిభవ నాన్ని ప్రారంభించారు. అలియాబాద్ గ్రామాభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, గ్రామ సర్పంచు జి.కుమార్‌యాదవ్, ఎంపిటిసిలు కె.అశోక్, ఎస్. శ్రీనివాస్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు కంటం కృష్ణారెడ్డి, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, ఉపసర్పంచు జి.ప్రభాకర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, జి.మల్లేశ్‌గౌడ్, మండల బిఆర్ఎస్ సీనియ ర్ నాయకులు టి.జగదీశ్వర్‌గౌడ్, నాయకులు అనిల్‌రెడ్డి, శ్రీనివాస్, పలువురు వార్డుసభ్యులు, సొసైటీ డైరక్టర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, పలువురు గ్రామ నాయకులు, పద్మ శాలి సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆ తరువాత అలియాబాద్ లోని శ్రీమల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద, డివిఎన్ఆర్ అపార్ట్‌మెంట్ వద్ద రోడ్ల ఏర్పాటుకు సిసి రోడ్ల నిర్మాణంకు గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని శంకుస్థాపనలు చేశారు.

అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్న ఘనత కెసిఆర్‌దే

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

ముస్లింలకు రంజాన్ కిట్స్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

చిక్కడపల్లి, ఏప్రిల్ 16ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తూ ఆయా వర్గాలకు మేలు చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆదివారం గాంధీనగర్ డివిజన్ పరిధిలోని సబర్మతినగర్ ఆవరణలో ఉన్న మస్జిద్-ఏ-సుభాని వద్ద ముస్లింలకు రంజాన్ కానుకలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వరాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నిమతాలను గౌరవిస్తోందని, బతుకమ్మ, క్రిస్మస్, రంజాన్ పండుగలకు కొత్త బట్టలను పంపిణీ చేస్తున్నదన్నారు. ముస్లిం సంక్షేమానికి సిఎం కెసిఆర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని, వారి పిల్లల విద్యకోసం ప్రత్యేకంగా గురుకులాలను సైతం ఏర్పాటు చేసి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని అన్నారు. మస్జిద్-ఏ-సుభాని కమిటీ చైర్మన్ మహ్మద్ యాకుబ్, వైస్‌చైర్మన్ మహ్మద్ మహబూబ్, ఉపాధ్యక్షుడు మహ్మద్ గౌస్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ దస్తగిర్, సంయుక్త కార్యదర్శి మహ్మద్ యాసీన్, కోశాధికారి మహ్మద్ మఫీజ్, సంయుక్త కోశాధికారి మహ్మద్ ఆదిల్, బిజెపి నగర నేత ఎ.వినయకుమార్, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, గడ్డమీది శ్రీనివాస్, హన్మంత్, వివిస్టీ.రాజు, శ్రీకాంత్, యాదగిరిగౌడ్, రెహ్మాన్, ఉమేష్, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తా

సిఈఓ మధుకర్ నాయక్

కంటోన్మెంట్ ప్లేగ్రౌండ్‌లో సమ్మర్ క్రీడలను ప్రారంభిస్తున్న సిఈఓ మధుకర్ నాయక్, జంపనప్రతాప్, మర్రి లక్ష్మారెడ్డి తదితరులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 16 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి క్రీడా మైదానాలు, క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ తెలిపారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్రీడా మైదానంలో కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుకర్ నాయక్ మాట్లాడుతూ బోయిన్‌పల్లి స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వాహణలో మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ సహకారంతో క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడా మైదానాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. వెటరన్ అంతర్జాతీయ క్రీడాకారుడు మర్రి లక్ష్మారెడ్డి, ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రఘుచరణ్, మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ప్రభుకుమార్‌ల సహకారంతో 2003 వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త సామల రాఘవరెడ్డి, నాయకులు నాగేశ్వర్ రావ్,ప్రసాద్,రావ్, దుర్గయ్య, జగదీశ్, సత్యనారాయణ, జయరాజ్, మునిరాజ్, స్టాన్‌లీ, కోచ్‌లు సుధీర్, సాయిబాబా, దాస్ తదితరులు పాల్గొన్నారు.

గంధంగూడలో రంజాన్ తోఫాను పంచిన కార్పొరేటర్

గంధంగూడలో ముస్లింలకు రంజాన్ తోఫాను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్

నార్సింగి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ ఒకటో వార్డు పరిధిలో ఉన్న గంధంగూడలో కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ ఆదివారం ముస్లింలకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమతాలు శాంతిని, సోదర భావాలను బోధిస్తాయన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలో ఉపవాస దీక్షలు చేసి, నిత్యం భగవంతుడిని తలుస్తుంటారన్నారు. అలాంటి వారికి రంజాన్‌తోఫాలు అందించి మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో మేలు చేస్తుందన్నారు. సీఏం కేసీఆర్ అన్ని మతాల పండగలకు సమాన ప్రాధాన్యతను ఇస్తున్నారని, బోనాలు, మతుకమ్మ చీరలు, రంజాన్, క్రిస్మస్ తోపాలు పంపిణీ చేసి అందరి వాడినని చాటుకుంటున్నారన్నారు. ఎవరి మతాలను వారు ఆచరిస్తూనే పరమత సహనం కలిగి ఉండాలని, ఇతర మతాలను గౌరవించాలని అప్పుడే సోదర భావం పెరుగుతుందని చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, బాబుమియ, మహ్మద్ ఫసియోద్దీన్, రషీద్, సలీం, శ్రీనివాస్ నగర్ కాలనీ అధ్యక్షులు నాగేష్, లక్ష్మణ్, రాజు, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్

అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు

అధ్యక్షుడిగా నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి.కృష్ణమూర్తి

చిక్కడపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికైంది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పి.నారాయణరెడ్డి, పి.కృష్ణమూర్తి, కోశాధికారి కె.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా మోత్కూరి నరహరి, జీటీ.గోపాల్‌రావు, ఎల్.రమణ, వై.వైకుంఠరావు, ఎస్.వీరన్న, ఎం.జనార్దన్‌రెడ్డి, ఎం.రంగయ్య, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ టి.సీతా రామ్, ఎన్.సోమయ్య, ఎన్.బ్రహ్మాచారి, ఎం.జనార్దన్‌రెడ్డి, ఎస్.వెంకటస్వామి, కె.నాగేశ్వరరావు, బి.స్వరాజ్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎల్.డి.ప్రసాద్, ఎస్.శశికాంత్, జి.జోగయ్, టిఎస్. రావు, ఎవి.శాస్త్రి, పి.బ్రహ్మయ్య, కె.రాధాకృష్ణ, జగదీశ్‌చంద్ర, సిహెచ్.సత్యనారాయణ, కె.వీరయ్య, సుదర్శన్, రామారావులు ఎన్నికైనారు. కార్యదర్శులు కె.రామ్మోహన్‌రావు, జి.అశోక్, జి.అంజయ్య, కె.పాండురంగారెడ్డి, డి.సురేశ్‌బాబు, విద్యాసాగర్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, బిజెఎం.రెడ్డి, ఎస్.లక్ష్మినారాయణ, ఎన్.వీరన్న, ఆడిట్ కమిటీ సభ్యులుగా మస్తాన్‌రావు, విద్యాసాగర్‌రెడ్డిలతో పాటు 62 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు

నిజాంపేట్,ఏప్రిల్16 ప్రభాతవార్త:పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధి సప్తపది గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఆదివారం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను ఢీకొట్టే పార్టీ రాష్ట్రంలో లేదని, పార్టీ విజ యానికి కష్టపడి చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్‌ను ఎదురించలేక ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షే మ పథకాలను విమర్శిస్తూ బీఆర్ఎస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో మనమందరం పార్టీ విజయానికి కలిసి కట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపా లరెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు రంగరాయ ప్రసాద్, కొలన్ గోపాల్‌రెడ్డి, కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, దూదిమెట్ల సోమేష్‌యాదవ్, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

బస్తీల్లో సమస్యలు పరిష్కరిస్తా

కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్

బేగంపేట ఏప్రిల్ 16, ప్రభా తవార్త : కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉం టానని, ప్రజల సమస్య లు పరిష్కరిస్తానని కంటోన్మెంట్ టీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్ ప్రజలకు భరోసా ఇచ్చారు. బస్తీ పాదయాత్రలో భాగంగా కంటో న్మెంట్ నియోజకవర్గం పరిధి లోని వార్డు 2 గన్‌బజార్‌లో బస్తీలో పర్యటించిన శ్రీగణేష్ ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. బస్తీలో ప్రధానంగా ఉన్న సమస్యలపై ఆయన ఆరా తీసారు. ఈ సందర్భంగా డ్రైనేజీ, తాగునీటి సమస్యలపై బస్తీవాసులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు.స్థానికంగా ఉన్న నీటి ఇబ్బందుల కారణంగా బోర్ వేయించాలని స్థానికులు విజ్ఞప్తి చేసారు. ఈ సమస్యలను తాను ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసికెళ్లి వీలైనంత త్వరగా సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి ఆయనహామీ ఇచ్చారు.

ఆరోగ్యశాఖమంత్రి టి.హరీష్‌రావును సన్మానిస్తున్న సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

వైద్యరంగానికి ప్రాధాన్యత : మంత్రి హరీష్‌రావు

అఫ్జల్‌గంజ్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలంగాణ రా ష్ట్ర వైద్య,ఆరోగ్య,ఆర్థిక శాఖమంత్రి టి.హా రీష్‌రావు అన్నారు. ఆదివారం రెడ్‌హిల్స్‌లోని క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శించారు.ఈసందర్భంగా తెలంగాణ ప్రభుత్వవిఫ్ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు,నాంపల్లి నియోజక వర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను శాలువ కప్పి సన్మానించారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

పాదయాత్రలో కార్పొరేటర్ రాజ్‌మోహన్‌ను సన్మానిస్తున్న మహిళలు

అఫ్జల్‌గంజ్,ఏప్రిల్ 16ప్రభాతవార్త: ప్రజా సమస్య ల పరిష్కారానికి మజ్లీస్ పార్టీ చిత్త శుద్ధి తో పనిచేస్తుందని పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్ తెలిపారు.ఆది వారం పురానాపూల్ డివిజన్ పరిధిలోని పార్డివాడ బస్తీలో పాదయాత్ర చేసి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీల్లో నెలకొన్న సమస్యలను దాదాపు 18 సంవత్స రాల కాలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో మజ్లీస్ నాయకులు శ్రీనివాస్,సుధాకర్ పాల్గొన్నారు.

అణగారిన వర్గాల సేవలకు గుర్తింపు
బత్తుల కిరణ్‌కు దళిత రత్న పురస్కారం

చిక్కడపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: భారత మాజీ ఉపప్రధానమంత్రి బాబూజగ్జీవన్‌రామ్ జయంతి ఉత్స వాల సందర్భంగా ప్రముఖ సంఘసేవకులు, గాంధీనగర్‌కు చెందిన బత్తుల కిరణ్‌కుమార్‌కు ఉత్సవ కమిటీ ద్వారా 'దళితరత్న' పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. దళిత రత్న పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా ఆదివారం గాంధీనగర్‌లో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్‌తో కలిసి సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్ కుమార్, రెహ్మాన్, గడ్డమీది శ్రీనివాస్, నర్సింగరావు, నగేశ్, మోహన్, ముచ్చకుర్తి ప్రభాకర్, ముఠా నరేశ్, పున్న సత్యనారాయణ, జీవై.గిరి, ఎస్టీ.ప్రేమ్, హనుమంతు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు వివేక్ చేసిన సేవల కు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందుకోవడం విశేషమన్నారు.

ముగిసిన పద్మశ్రీ డాక్టర్ శోభానాయుడు జయంతోత్సవాలు

అమలాపురం కన్నారావుకు 'శోభానాయుడు స్మారక పురస్కారం' అందించిన సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: కూచిపూడి నాట్యకళకు పద్మశ్రీ డాక్టర్ శోభానాయుడు ఎంతో శోభనిచ్చారని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నాట్యశాఖ ఆచార్యులు డాక్టర్ జొన్నలగడ్డ అనూరాధ అన్నారు. కూచిపూడి నాట్యమంటే అందరికీ తెలిసిన పేరు శోభానాయుడు ఆ కళకే శోభ తెచ్చారన్నారు. విఖ్యాత కూచిపూడి నాట్యగురువు పద్మశ్రీ డాక్టర్ శోభానాయుడు రెండు రోజుల పాటు జయంత్యుత్సవ్ కార్యక్రమం ముగింపు సభ చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె శిష్యబృందం సభ్యులు సుజాతామూర్తి, లావణ్య, ఉషా కిరణ్, భాస్కర్, పూర్ణ తదితరులు కలిసి ఉత్సవం జరిగింది. శోభానాయుడు శిష్యులు శివరంజనీ నాయుడు బృందం శివస్తుతి, విజయశాస్త్రి అన్నమయ్య కీర్తన, అనిత జతి స్వరంలను నయనమనోహరంగా నర్తించారు. ఆచార్య జొన్నలగడ్డ అనూరాధ ప్రముఖ గాయకుడు అమలాపురం కన్నారావుకు 'శోభానాయుడు స్మారక పురస్కారం' ప్రదానం చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నృత్యకళాకారులు భాగవతుల సేతూరామ్, సుమలత పాల్గొని ప్రసంగించారు.

పోస్టల్ డివిజన్ ఏర్పాటు చేయాలి

కమ్యూనికేషన్ సహాయమంత్రికి వినతిపత్రం అందచేస్తున్న పోస్టల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు

ధర్నాచౌక్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని నూతన జిల్లాలకు అనుగుణంగా పోస్టల్ డివిజన్ ఏర్పాటుచేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంఘమైన భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తెలంగాణ సర్కిల్ కార్యదర్శి పి.లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాద్ వచ్చిన కేంద్ర కమ్యూనికేషన్‌శాఖ సహాయ మంత్రి దేవుసిన్ చౌహాన్‌ను భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోస్టల్ శాఖలో నెలకొని ఉన్న సమస్యలను మంత్రికి విన్నవించామని తెలి పారు. పోస్ట్ మాన్ డెలివరీ ఉద్యోగులకు మెబైల్‌ఫోన్ ఎలవెన్స్‌లు పదివేల రూపాయలు ఇవ్వాలని, పోస్టల్ అకౌంట్స్‌ను వికేంద్రీకరిం చాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఢిల్లీ వెళ్లిన వెంటనే త్వరితగతిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో బీఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు రవిశంకర్ అల్లూరి, గ్రూప్ సి యూనియన్ అధ్యక్షులు వెంకటేష్, డిప్యూటి కార్యదర్శి వెంకట్‌రెడ్డి, పోస్ట్‌మాన్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, అంజన్‌కుమార్, ఇతర నాయకులు తిరుపతి వెంకట్, రమేష్, శ్రీనివాసరావు, యాదగిరి పాల్గొన్నారు.

మోండా డివిజన్‌లో పర్యటించిన లాస్య నందిత

అడ్డగుట్ట,ఏప్రిల్ 16 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న కుమార్తె లాస్య నందిత ఆదివారం మోండా డివిజన్‌లోని లోహియ నగర్, డొక్కలమ్మ దేవాలయం, శివాజీ నగర్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న మంజూరు చేసిన డ్రైనేజీ, మంచినీరు పైప్‌లైన్ నిర్మాణం పనులు వేగవంతంగా సాగేందుకు చర్యలు తీసుకుం టామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, బత్తుల నారాయణ, నిత్యానంద్, సురేశ్, నాగినేని సరిత, భవానీ పాల్గొన్నారు.

400 మంది ముస్లింలకు రంజాన్ కానుకులు పంపిణీ

నిరుపేద ముస్లింలకు బియ్యం, నిత్యావసరలను పంపిణి చేస్తున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: రంజాన్ పండుగ ను పురస్కరించుకుని గోల్కొండ డివిజన్‌లోని అశోక్‌నగర్‌లో ముస్తాఫ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 400 మంది నిరుపేద ముస్లింలకు ఆదివారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ బియ్యం, నిత్యావసర వస్తువులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రంజాన్ పండువను జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ రంజాన్ కానుకులను పంపిణి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సమీ డాక్టర్ శ్రీనివాస్, మోహిన్, శంకర్, ప్రభాకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అభినందనకు సభకు విద్యాశాఖ

మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వానం

బేగంబజార్,ఏప్రిల్ 16ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి, సిఎం కెసిఆర్ ప్రత్యేకంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరును నామకరణం చేసినందుకుగాను ఈనెల 21వ తేదిన బాబు జగ్జీజీవన్‌రాం ఏడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సోసైటి ఆధ్వర్యంలో అభినందన సభను నిర్వహిస్తు న్నట్లు సోసైటి అధ్యక్షులు కొమ్ముల నరేందర్ తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణ విద్యాశాఖ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రాన్ని అందచేశారు. ఈ సభను రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరికలు

జవహర్ నగర్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : ఆల్ ఇండి యా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ వి ప్రసాద్ తెలిపారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాష్ట్ర కార్యాలయం లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు తమ పార్టీలో చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, కాప్రా మండల కార్యదర్శి రుద్ర వెల్లి బబ్లు చారి, జవహర్ నగర్ ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంగళంపల్లి తిరుపతి, కలిశెట్టి రాజు, షేక్ ఆరిఫ్, బోన్సాని నవీన్, కోడూరి శ్రవణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కాటేదాన్‌లోని ఆహార పదార్థాల తయారీ పరిశ్రమలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : కాటేదాన్‌లో ఆహా ర పదార్థాల తయారీ పరిశ్రమలపై శనివారం ఫుడ్ సేఫ్టీ ఆధారిటీ అధికారులు,రాజేంద్రనగర్ జోన్ పోలీసులు కలిసి ఆరు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు.విష పూరితమైన కెమికల్స్‌ను ఉపయోగించి అల్లం వెల్లుల్లి వంటి పేస్టులను నిల్వ ఉంచటాన్ని అధికారులు గుర్తించారు.17 కంపెనీలకు నోటీ సులు అందజేశారు. అన్ని కంపెనీలు నుంచి ఆహార పదార్థాల శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌లకు పంపించి అవి ప్రజల ప్రాణాలకు హాని కలిగించేవిగా ఉందని తేలితే క్రిమినల్ కేసులునమోదు చేస్తామని అధికారులు తెలిపారు.ఈ దాడులలో యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ సెఫ్టీ అధికారి వి.జ్యోతిర్మయి, కంట్రోలర్ ఆఫ్ సేఫ్టీ డిసిగ్నేటెడ్ అధికారి సంగారెడ్డి ధర్మేంధ్ర పాల,కామారెడ్డి ఫుడ్ సేఫ్టీ అధికారి సునీత, యాదాద్రి భవనగిరి ఫుడ్ సేఫ్టీ ఆధికారి స్వాతి,సిరిసిల్ల ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష,మహామూబ్‌నగర్ ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్,జిహెచ్ఎంసి ఫుడ్ సెఫ్టీ అధికారులు సిరాజ్, దైవంత్, శృతి,రాజేంద్రనగర్ డిసిపి ఆర్.జగదీశ్వర్‌రెడ్డి, మైలార్‌దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ సిఐ పి.మధుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కాగా అల్లం వెల్లుల్లి, బేకరీ ప్రొడక్ట్స్ తయారు చేసే పరిశ్రమలు, కుర్కురే వంటి పరిశ్రమలకు నోటీసులు ఇచ్చామని సంబంధిత అధికారులు వెల్లడించారు.

ఘనంగా పి.వి.నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవం

బంగారు పతకాలను అందుకుంటున్న జక్కిడి ప్రణతి

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : పి.వి.నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం 4వ స్నాతకోత్సవం ఆదివారం రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఘనంగా జరిగింది.మానవులు మరియు జంతువుల ఆరోగ్యం పరా వ్యవరణంతో ఒక దానితో ఒకటి అనుసంధానించబడిందని ఈ వన్ హెల్త్ కాన్సెప్ట్‌ని అభివృద్ధి చేయటం లో పశు వైద్యుల కీలక పాత్ర పోషించాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, పి.వి.నరసింహా రావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డాక్టర్. తమిళి సై సౌందర్ రాజన్ పిలుపు నిచ్చారు.పి.వి.నరసిం హారావు పశు వైద్య విశ్వవిద్యాలయం 4వ స్నాతకోత్సవంలో గవర్నర్ పర్చువల్ పద్ధతిలో పాల్గొని ప్రసంగించారు.స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజస్థాన్ యూనివర్శిటి ఆఫ్ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్ ఉప కులపతి ప్రొఫెసర్ సతీష్ కుమార్ గార్గ్ మాట్లాడుతూ విద్యార్థులు పాడి పశువుల రంగంలో అంకుర సంస్థలు మొదలు పెట్టడం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి చేరుకోవచ్చునని తెలిపారు.పశు వైద్య విశ్వ విద్యాయలం ఉప కులపతి డాక్టర్.వి.రవీందర్‌రెడ్డి పశు వైద్య విశ్వ విదా ్యలయం ప్రగతిని వివరించారు.కాగా విశ్వ విద్యాలయంలో వివిధ రంగాలలో అద్భుత ప్రతిభ కనపరిచిన ముగ్గురు అధ్యాపకులు, విద్యార్థినులకు బంగారు పతకాలను అందజేశారు. విశ్వవిద్యాలయానికి చెందిన 239 మంది విద్యార్థులకు స్నాతకోత్సవంలో పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్.విరోజిరావు, పాలక మండలి, అకాడమిక్ కౌన్సిల్ సభ్యులతో పాటు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

దాతల నుండి సేకరించిన నిధుల్లో దుర్వినియోగం జరిగింది

కబీర్‌నగర్‌లో హనుమాన్ దేవాలయంలో సమావేశంలో పాల్గొన్న ఆలయ మాజీ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : హనుమాన్ ఆల యం పునర్నిర్మాణం కోసం దాతల నుండి సేకరించిన నిధులు దుర్వినియోగం జరిగిందని కబీర్‌నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు కె.గోపాల్‌రెడ్డి ఆరోపించారు. ఈసందర్భంగా ఆదివారం కబీర్‌నగర్‌లోని హనుమాన్ ఆలయంలో స్థానిక ప్రజలతో పాటు భక్తులకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ మోతీనగర్ పరిదిలోని కబీర్‌నగర్‌లో హనుమాన్ దేవాలయం దాదాపు ఆరు దశాబ్దాల చరిత్ర గల చరిత్రతో ఎంతో మహిమ గల ఆలయం అన్నారు. మొదట్లో 50గజాలతో ఉన్న ఆలయం తాను అధ్యక్షుడిగా ఉన్నపుడు మరో 80గజాల స్థలాన్ని కొనుగోలు చేసి ఆలయానికి అందజేయడం జరిగిందన్నారు. ఆదేవిధంగా పక్కనే ఆనుకుని పోచమ్మ దేవాలయాన్ని దాదాపు 300గజాల స్థలంలో ఎంతో పవిత్రంగా నిర్మించామని తెలిపారు. అయితే గత కొన్ని సంవత్సరాల క్రితం మోతీనగర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఆలయాన్ని పునర్ నిర్మిస్తానని స్థానిక బస్తీ వాసులను నమ్మించి ఆలయ నిర్మాణం పేరుతో అత్యధికంగా నిధులను దాతల నుండి సదర్‌వ్యక్తి సేకరించినట్లు ఆరోపించారు. తమ వద్ద అన్ని రకాల ఆధారాలు ఉన్నాయని దాదాపు తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఆలయ నిర్మాణం పూర్తికాక పోవడంతో దాతల నిధులు తప్పదారి పడుతున్నాయని అనుమానం వచ్చి అందుకు సంబంధించిన పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని నిలదీయడం తో సరియైన సమాధానం చెప్పకుండ

నవీన్ కుమార్ గౌడ్ తండ్రి శ్రీశైలం గౌడ్‌కు సంతాపం తెలియజేస్తున్న వీర్లపల్లి శంకర్

సినీయర్ కాంగ్రెస్ నేతకు పితృవియోగం

-పరామర్శించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి శంకర్

నందిగామ,ఏప్రిల్ 16,ప్రభాతవార్త : ఆదైర్యపడోద్దు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ భరసా ఇచ్చారు.నందిగామ మండలం దేవుని మామిడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువనాయకుడు జి.నవీన్ కుమార్ గౌడ్ తండ్రి శ్రీశైలం గౌడ్ ఆదివారం మృతి చెందారు.సమాచారం తెలిసిన వీర్లపల్లి శంకర్ హుటాహుటిన దేవునిమామిడిపల్లి వెళ్లారు.మృతుడు శ్రీశైలం గౌడ్ భౌతిక కాయంపై పూలమాల వేసి సంతాపం వ్యక్తం చేస్తూ నవీన్ కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

-మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు ప్రియాంక

వెంకమ్మగూడలోని వైకుంఠధామంలో బోరుబావిని తవిస్తున్న ఎంపిపి తదితరులు

నందిగామ ఏప్రిల్ 16,ప్రభాతవార్త : సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రధాత సిఎం కెసిఆర్ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని నంది గామ మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు ఎం.ప్రియాంక శివశంకర్ గౌడ్ అన్నారు.ఆదివారం నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రా మంలో సర్పంచ్ బుయ్యనీ రజనీత వీరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో వైకుంఠధామంలో ప్రభుత్వ నిధులతో బోరు బావి త్రవించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి హాజరైయ్యారు.ఈ కార్యక్ర మంలో చెగూరు సింగిల్ విండో చైర్మన్ గోర్లపల్లి అశోక్,వార్డు సభ్య లు గుండాల కవిత శ్రీనివాస్,వడ్డేశ్రీను,కోఆప్షన్ సభ్యులు వడ్డే నారా యణ,బుయ్యనీ సతీష్,బుయ్యనీ శ్రీకాంత్,బుయ్యనీ వెంకటేష్, కారొబార్ సిద్దు,బీమయ్య,రాములు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన గిరిజన నాయకులు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గిరిజన నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 16,(ప్రభాతవార్త): షాద్‌నగర్ పట్టణంలో గిరిజన భవన నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను జిల్లెడు చౌదరిగూడ మండల గిరిజన నాయకులు శాలువాలతో సన్మానించారు. గతంలో ఎప్పుడు లేని విదంగ గిరిజనులకు ప్రత్యేకత కల్పించి వారి అభివృద్ధికి కృషి చేస్తు న్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి గిరిజనులు ఎల్లప్పుడు రుణపడి ఉంటా రని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రమేష్ నాయక్, మోతిలాల్ నాయక్, రవి నాయక్, హన్మంతు, సేవ్యా, పాండు, కిషన్, బాలు, వినోద్, సంతోష్, రూప్‌సింగ్, శివ, రాము లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు

జిల్లెడు చౌదరిగూడలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 16,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో సోమవారం కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు విజయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

జిల్లెడు చౌదరిగూడలో ఎమ్మెల్యే పర్యటన

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 16,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో సోమవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హఫీజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఇంద్రా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగ నిర్మించిన అద నపు గదుల ప్రారంభోత్సవం, కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని ఆయన కోరారు.

పేదలకు కోసమే ఉచిత అన్నదానం

శంషాబాద్ ఏప్రిల్16,ప్రభాతవార్త : శంషాబాద్‌లోని పేద ప్రజలకు ఒకపూట విందు భోజనం పెట్టడం కోసమే అన్నదాన శిబిరాన్ని ఏర్పా టు చేసినట్లు ప్రముఖ వ్యాపారవేత్త కందకట్ల సిద్దు రెడ్డి తెలిపారు. సంగీత మొబైల్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరాన్ని ప్రముఖ సిని నటుడు ఇంద్రసేన ఆదివారం ప్రారంభించారు.

ఈసారి ప్రకాష్ గౌడ్ గెలిస్తే మంత్రి అవుతాడు

శంషాబాద్ ఏప్రిల్16,ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి కెసిఆర్ మూడోసారి సిఎం కావడం నాలుగో సారి గెలిస్తే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంత్రి కావడం జరుగు తుందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ మాజీ మంత్రి ఎల్.రమణ జ్యోశ్యం చెప్పారు.శంషాబాద్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు దూ డల వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం జరిగిన ఆత్మీయ సమ్మే ళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎల్ రమణ మాట్లాడు తూ రాష్ట్రంలో ముచ్చటగా మూడవసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని కెసిఆర్ మరోసారి సిఎం కావడం ఖాయమని అన్నారు.

మరో మూడు నెలల్లో త్రిబుల్ వన్ జీవోను పూర్తిగా రద్దుచేసి శంషా బాద్‌లో అభివృద్ధిని వేగవంతం చేస్తామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.గృహ నిర్మాణాలకు అనుమతించే విధానం త్వరలో రాబోతున్నదని ఇకపై శంషాబాద్ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని ఆయన అన్నారు. ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సందర్భంగా శంషాబాద్‌ల్లో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిం చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు నీరటి తన్వీరాజు ముదిరాజ్,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,టిఆర్ఎస్ ప్రముఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా భద్రేశ్వరుడి రథోత్సవం

రథానికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

తాండూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : తాండూరులోని శ్రీ భావిగి భద్రేశ్వర జాతర ఉత్సవాల్లో తొలి ప్రధాన ఘట్టం రథోత్సవం శనివారం అర్ధరాత్రి దాటాక కనుల పండువగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామివారి రథోత్సవం నిర్వహించారు. రథం ముందు ఆలయ ధర్మకర్తలు పూర్ణాహుతి సమర్పించారు. రథోత్సవ వేడుకలను తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. తాండూరు ప్రాంతంతో పాటు కోడంగల్, పరిగి, మహబూబ్‌నగర్, పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ ఉత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి ఇల్లా ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభ్రప్రద పటేల్, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ రాజుగౌడ్, భద్రేశ్వర్ దేవాలయ చైర్మన్ బంటారం సుధాకర్, వివిద పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, వీరశైవ సమాజం ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవ వేడుకల్లో భాగంగా ప్రత్యేక నిపు ణులు తయారుచేసిన 54 అడుగుల భద్రేశ్వరుడి రథం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథం ముందు పూర్ణకుంభం పోసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య మహా హారతి కార్యక్రమం నిర్వహించి రథాన్ని ముందుకు లాగారు. ఆలయ ప్రాంగణం నుంచి రాత్రి 12.00గంటలు దాటాక వేలాది మంది భక్త జనం మధ్య రథా న్ని సమీపంలోని బసవన్నకట్ట దాకా లాగారు. అక్కడ బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ ప్రాంతం భద్రేశ్వరుడి నామస్మరణతో మారుమో గింది. అనంతరం అక్కడినుంచి తిరిగి భద్రేశ్వర ఆలయ ప్రాంగణానికి తీసుకు వచ్చారు. సుమారు 1.30గంటలకు తిరిగి ఆలయ ప్రాంగణానికి రథాన్ని తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మరోవైపు వేడుకలను పురస్కరించుకుని పోలీసు శాఖ భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. భద్రేశ్వర ఆలయం పరిసర ప్రాంతాల్లో పెద్దఎత్తున పోలీసులను మొహరించారు. అక్కడి ప్రాంతంలో ట్రాఫిక్ రాకపో కలను పూర్తిగా దారి మళ్ళించారు. ఎటువంటి అవించనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు. ప్రత్యేక బలగాలను మోహరించారు. రహస్య కెమెరా లను ఏర్పాటు చేశారు. రథోత్సవ వేడుకలు ఎలాంటి ఆవాంచనీయాలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి. మరోవైపు ఉత్సవాలలో రెండో ఘట్టమైన లంకా దహన కార్యక్రమం ఆదివారం అర్ధరాత్రి నిర్వహించేందుకు ఆలయ కమిటి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

రథోత్సవంలో ఆదిపత్య పోరు

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వర్గీయుల మధ్య రగడ

ఖండించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎం.రమేష్

ఎంతో ప్రశాతంగా జరిగే భావిగా భద్రేశ్వర స్వామి జాతర రథోత్సవంలో అధికర టిఆర్ఎస్ పార్టీలో నేతల మధ్య ఆధిపత్య పోరు బయటపడింది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వర్గీయుల మధ్య రగడ నెలకొంది. అధికార పార్టీలోని వర్గపోరును జాతర ఉత్సవాలలో బయటపెట్టడంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎం.రమేష్ తీవ్రంగా ఖండించారు. పవిత్రమైన దైవకార్యంలో కూడ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వర్గీయుల మధ్య రగడ చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. దేవస్థానాలను రాజకీయ వేధికలుగా చేస్తూ పబ్బం గడపటం సిగ్గు చేటని మండిపడ్డారు. ఇద్దరు నేతలు తాండూరు ప్రాంతం అభివృద్ధిపై పోటీ పడటం లేదని, కానీ జాతర ఉత్సవాలలో ఆధిపత్యాన్ని ప్రదర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. అనాది కాలం నుండి శ్రీ భావిగి భద్రేశ్వరుని రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని, జాతర ఉత్సవాలలో అధికార పక్షం, విపక్షం అంటూ తేడా లేకుండా అందరు సోదరభావంతో పండుగను జరుపుకొం టారని గుర్తుచేశారు. ఇప్పుడు దానికి విరుద్దంగా అధికార పక్షం వారే తమ వర్గపోరును బయటపెట్టడం తాండూరు ప్రజలు సహించబోరని అన్నారు. శనివారం జరిగిన భద్రేశ్వరుని రథోత్సవమే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు చివరి దని, మళ్ళీ వచ్చే జాతర ఉత్సవాలలో ప్రజలు వారిని ఎక్కడ కూర్చో బెట్టాలో అక్కడే కూర్చోబెడతారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఏ సమయంలో జవాబు చెప్పాలో వారికి తెలుసని రమేష్ మహారాజ్ చురకలు వేశారు.

బలగం సినిమాను తిలకిస్తున్న ఎంపీపీ

మల్లాపూర్‌లో బలగం సినిమా ప్రదర్శన

కొత్తూర్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :

తెలంగాణలో పల్లె పల్లెనా బలగం సినిమా పేరే వినిపిస్తోందని కొత్తూర్ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కొత్తూర్ మండల ం మల్లాపూర్ గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ పిన్నింటి హరిత ఆధ్వర్యంలో బలగం సినిమాను గ్రామ ప్రజల కోసం ప్రద ర్శించారు. మనుషుల మధ్య చెదిరిపోతున్న అనుబంధాలు, ఆప్యాయతల గురించి చెప్పడమే కాకుండా పాత రోజులను గుర్తుకు తీసుకొచ్చిందని ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గ్రామాల్లో టీవీలు పెద్దగా ప్రవేశం చేయకముందున్న రోజులను గుర్తు చేస్తుందని, ఆరోజుల్లో ఊర్లలో ఇలాగే పదలు ఏర్పాటు చేసి సిని మాలను ప్రదర్శించే వారని, అదేవిదంగా ఈరోజు పెద్ద పెద్ద స్క్రీన్లు ఏర్పాటు చేసి ఈ సినిమాను ప్రదర్శిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. గ్రామ ప్రజలంతా కలిసి ఈ సినిమాను చూస్తుండటం సంతోషంగా ఉందన్నారు. ఆ పాత్రల్లో తమ జీవితా లను చూసుకుంటూ కన్నీళ్లు పెట్టుకుంటున్నారన్నారు. గ్రామాల్లో పెద్ద తెరను ఏర్పాటు చేసి సినిమాను చూస్తుండటం సంతోషంగా ఉందన్నారు. ఆ పాత్రల్లో తమ జీవితాలను చూసుకుంటూ కన్నీళ్లు పెట్టుకుంటున్నారన్నారు. గ్రామాల్లో పెద్ద తెరను ఏర్పాటు చేసి సినిమాలు ప్రదర్శించడం పాత రోజుల్లో ఒక మర్చిపోలేని జ్ఞాపకం అని సుమారు 30ఏళ్ల కిందట ఈ సంప్రదాయం కొనసాగిందని, ఊర్లలోకి టీవలు పెద్దగా రాకముందు, ఆదివారం మినహా మిగిత రోజుల్లో టీవీల్లో సినిమాలు ప్రసారం కానీ రోజుల్లో గ్రామ ప్రజలకు ఇదోక పెద్ద కాలక్షేపం అన్నారు. పగలంతా పనులతో ఆలసి సోలసిన ఊరి జనం రాత్రి భోజనం తర్వాత సినిమాలు చూసి ఎంజాయ్ చేసేవారు. అందరూ కలిసి అలా సినిమా చూ డటం అదొక మంచి అనుభూతి అని ఇప్పుడు కాలం మారిందని, ఈ సరదాలన్ని కనుమరుగయ్యాయని, అయితే బలగం సినిమా ఇప్పుడు పాత రోజులను తిరిగి తీసుకొచ్చిందని, ఊర్లలో ఈ సినిమాను పెద్ద పెద్ద తెరలు ఏర్పాటు చేసి ప్రదర్శిస్తున్నారని తాము కూడా గ్రామస్థుల కోసం యువకులు, గ్రామ పెద్దలు చొరవ తీసుకుంటున్నారని తెలిపారు.

చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక పూజలు

కొత్తూర్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :

కొత్తూర్ మండలంలోని గూడూరు గ్రామంలో శ్రీవిశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో పూజలు ప్రారంభించి 45రోజు లు పూర్తయిన సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిం చిన పూజ కార్యక్రమంలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆలయ నిర్వహణకై రూ.1లక్ష విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆ భగవంతుని ఆశీస్సు లు ఎల్లవేళలా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సత్త య్య, చేగూర్ సింగిల్ విండో వైస్ చైర్మెన్ పద్మారావు, మాజీ ఎంపీటీసీ దర్శన్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

అణగారిన వర్గాలకు అండగా ఉప్పల ట్రస్ట్

తలకొండపల్లి ఏప్రిల్16,ప్రభాతవార్త : అణగారిన వర్గాలకు అం డగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నిలుస్తుందని జడ్పిటిసి ఉప్పల వెం కటేష్ పేర్కొన్నారు.ఆదివారం తలకొండపల్లి మండల పరిధిలోని తాళ్లగడ్డ తండాలో ఉప్పల ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ప్రారంభించారు.అలాగే జడ్పిటిసి నిధుల నుంచి అంగన్‌వాడీ కేంద్రానికి మూడు లక్షల రూపాయలు ఇస్తానని హామి ఇచ్చారు.నిరుపేద కుటుంబాలకు 5 పూర్తి ఇండ్లకు శంకుస్థాపన చేశారు.

ఎడవెల్లి గ్రామంలో : మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పర్యటించి పేద కుటుంబాలకు చెందిన 9 పూర్తి ఇండ్లు ,20అసంపూర్తి ఇండ్లను ప్రకటించి పేదల కల్లలో ఆనందాలు నింపారు. అనంతరం ఎడవెల్లి గ్రామంలో ట్రస్ట్ ద్వారా నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని చెప్పారు.

కాటమయ్య దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నేతలు

తాండూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : తాండూరు మండలం జిన్‌గుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన గౌడ్ సంఘాల కుల దైవం కాటమయ్య దేవాలయ ప్రారంభోత్సవంలో పలువురు నేతలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేప ట్టారు. దేవాలయ ప్రారంభోత్సవంలో పెద్దెముల్ జెడ్పిటిసి ధారాసింగ్, మాజీ జెడ్పిటిసి రాకేష్, సీనియర్ నాయకులు జనార్దన్‌రెడ్డి, నర్సిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున దేవాలయ జాతర ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

నేడు పిఎంజెబి పై అవగాహన సదస్సు

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 16,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరి గూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవా రం పిఎంజెబి (ప్రధాన మంత్రి జీవన్ భీమా యోజన) పై అవగా హన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మహేష్‌బాబు ఆదివా రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కో న్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, పంచాయి తీ కార్యదర్శులు, ఈజిఎస్ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది తప్పక హాజరు కావాలని ఆయన సూచించారు. అవగాహన సదస్సు మధ్యహ్నం 12గంటలకు ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

దళిత ఉద్యోగ రత్న అవార్డు అందుకున్న రామనాధం



దళిత ఉద్యోగరత్న అవార్డు అందుకుంటున్న రామనాధం

యాచారం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

రంగారెడ్డి జిల్లాకు చెందిన విద్యుత్‌శాఖకు చెందిన ఉద్యోగి ధార రామనాధంకు డాక్టర్ బిఆర్ అ ంబేద్కర్ 132వ జయంతి సంద ర్భ ంగా ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలంగాణ ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ మేడి రాజీవ్‌సాగర్ చేతుల మీదుగా ఉద్యోగ రత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, దార సత్యం, పురుషో త్తం, మల్లిఖార్జున్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో 50 వేల మెజార్టీతో విజయం సాధిస్తాం

ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

పెద్దేముల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: గత యాభై ఏళ్ళుగా చేయని అభివృద్ధిని నాలుగేళ్ళలో చేసి చూపించానని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలో నిర్వహించిన బిఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి యంపి రంజిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ పల్లెపల్లెకు పైలెట్ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించుకొని ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఇంత జనం రావడం చూస్తుంటే రాబోయే ఎన్నికలలో 50 వేల మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ప్రతి ఒక్కరు నాపై చూపిస్తున్న ఆదరణ, అభిమానం మరువలేనిదని, మీ గ్రామాల అభివృద్ధి మా భాధ్యత, మీ సమస్యల పరిష్కారం మా భాధ్యత అని అన్నారు. గత పాలకులు దొంగల్లా వచ్చి దొంగల్లా పారిపోయారని తాండూరు ప్రాంతానికి ఉద్ధరించింది ఏమిటని ప్రశ్నించారు. ఎవరికి అదిరేది లేదు ఎవరికి బెదిరేది లేదు నేను పక్కా లోకల్ తగ్గెదేలా అని అన్నారు. ఒకప్పుడు పల్లెల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉండేవి ఇప్పుడు మంచి రోడ్లు, ఇంటి ముందు నళ్ళాలు, గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా కనిపిస్తున్నాయని, చెత్త తీయడానికి ట్రాక్టర్లు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు తదితర వాటితో పల్లెల రూపురేఖలు మార్చామని అన్నారు. ప్రతి గ్రామానికి రూ.50 లక్షలు నిధుల మంజూరుతో అభివృద్ధి చేసి సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే గ్రామాలు బాగుంటాయి తద్వారా రాష్ట్రం బాగుంటుందని భావించిన ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల కోసం రైతుబందు, రైతుభీమా, ఉచిత కరెంటు అందజేయడం జరిగిందని అన్నారు. మహిళల కోసం కేసిఆర్ కిట్, శాదిముబారక్, కల్యాణలక్ష్మి, విదేశాలలో చదువుల కోసం రూ.20 లక్షలు ఇచ్చిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందని అన్నారు. మీ అందరి ఆశీర్వాదం సిఎం కేసీఆర్‌పై, తనపై ఉండాలని విన్నవించారు. అతి తక్కువ కాలంలోనే తాండూరు చరిత్రలో ఎవ్వరు చేయని అభివృద్ధి చేసిన తనను మరోసారి మీ బిడ్డగా ఆశీర్వదించాలని అన్నారు. దేశంలోనే తాండూరును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు పరిణయాద క్రిష్ణమూర్తి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రాజుగౌడ్,యంపిటిసిల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీ,యంపిపి టి.అనురాధరమేష్, మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ ఉప్పరి మహేందర్,ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి,మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బి.జనార్దన్‌రెడ్డి, యంపిటీసీల ఫోరం అధ్యక్షుడు ధన్‌సింగ్,సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్, జితేందర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ద్యావరి విజయమ్మ, హైదర్, యంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

త్వరలోనే కరెంట్ వైర్ల దొంగలను పట్టుకుంటాం: సిఐ

బోరుబావిలోకి ఉన్న కరెంట్ కేబుల్‌ను కటిచేసిన(ఫైల్)

రారిని దొంగిలించి, పైన ఉన్న రబ్బర్ వైర్‌ను అక్కడే వడవేసి వెళ్లిన దృశ్యం

మొయినాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : మొయినాబాద్ మండలంలోని శ్రీరాంనగర్ గ్రామంలో రైతులకు దోంగల బెడద పట్టుకుంది, అదివారం తెల్లవారు జామున శ్రీరాంనగర్ గ్రామానికి చెందిన కొంత మంది ఎస్సీకూలానికి చెందిన 17 మంది రైతులు పోలానికి వెళ్లి చూడగా కరెంట్ పోల్ నుండి, బోరుబావిలోకి మోటార్‌లకు ఉన్న కరెంట్ కేబుల్‌ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దోంగలిం చారు, ఉదయం రైతులు పోలానికి నీరు పెడుదామని వెళ్లి చూడగా కరెంట్ వైర్ లేకుండా కట్ చేసి ఉంది, దింతో ఒక్కరికోక్కరు రైతులు ఇలా జరిగిందని అనుకునే లోపు ఒక్కోక్కరిగా రైతులు వెళ్లి చూడగా 17 మంది రైతులు కరెంట్ వైర్‌లను దోంగలించారు, దింతో రైతులు లబోదిబో అంటు మొయినాబాద్ పోలీసులను ఆశ్రహించారు, అదే గ్రామానికి చెందిన రైతుల పోల్లాలో కరెంట్ లేకపోవడంతో రైతులు వేసుకున్న, కూరగాయలు, ఆకుకూరల పంటలు నీరులేకపోతే ఎండిపోతా యని బాదను వ్యక్తం చేశారు, భూమిపై పెట్టిన పెట్టుబడి కాస్త ఆవిరైపోతుం దన్నారు, పోలీసులు ఈ మేరకు కేసు నమోదుచేసుకోని దర్యాప్తు చేసి త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు, ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కచ్చితంగా ఇంటి దోంగే అయింటాడని, అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది, ఒక్కేరో జు చుట్టు ప్రక్కల ఉన్న రైతులందరివి ఒకేసారి, ఒకే సమయంలో కరెంట్ తీగలు కత్తరించడం అంటే ఏవరో మాగ్రామానికి చెందిన ఆ ప్రాంతం మంతా తెలిసినవారు అయివుంటారని అనుమానం వ్యక్తపరుస్తున్నారు, ఇంటి దోంగను ఈశ్వరుడు కూడ పట్టుకోలేరని మాట్లాడుకుంటున్నారు, ఇప్పటికిప్పుడు కోత్త కేబుల్‌ను తెచ్చుకోవడానికి మా యోక్క ఆర్థిక పరిస్థితులు సహకరించవని ఆవేదనను వ్యక్తం చేశారు, కేబుల్ వైర్‌ను కటిచేసి అందులో ఉన్న రాగిని తీసి, మిగితా పైన ఉన్న లబ్బర్ కేబుల్‌ను అక్కడే పడవేసి వెల్లిపోయారన్నారు, పోలీసులు దోంగలను త్వరగా గుర్తించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు, దోంగ దోరికిన వెంటనే మాకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతున్నారు,

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: మంచాల మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆదివారం టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి సమక్షంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి

సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం పట్ల కృతజ్ఞతలు

యాచారం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

యాచారం మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయడం పట్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష,పిఎసిఎస్ చైర్మన్ తోటి రాజేందర్‌రెడ్డిలు ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ తిరుగులేని శక్తిగా మారిందన్నారు. టిఆర్ఎస్ అంటే క్రమశిక్షణ, సమన్వయం, సమిష్టిగా నాయకుల, కార్యకర్తల క్రియాశీల కార్యని ర్వాహణతో అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. మండలంలో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న ఇతర పార్టీల నాయకులకు ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి పలు అంశాలపై స్పష్టత ఇచ్చారని పేర్కొన్నారు. బఫర్ జోన్ ప్రసక్తే లేదన్నారు. బొక్కల కంపెనీ మూసివేయించిన విషయాన్ని గుర్తు చేశారు. యాచారంలో మైనింగ్ అనుమతులను అడ్డుకున్న విషయం తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.

శ్రీగంగమ్మ తల్లి కల్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి

శ్రీగంగమ్మ,శ్రీకట్టమైసమ్మ అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు,తదితరులు

శామీర్‌పేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

లక్ష్మాపూర్ గ్రామంలో శ్రీగంగమ్మ తల్లి కల్యాణోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఆదివారం ఉదయం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్‌లో జరిగిన శ్రీగంగమ్మ కల్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొని శ్రీగంగమ్మ తల్లిని మంత్రి మల్లారెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. అదే విధంగ శ్రీకట్ట మైసమ్మ తల్లి అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగ కట్టమైసమ్మ అమ్మవారిని మంత్రి దర్శించుకుని పూజలు చేశారు. వర్షాలు కుర వాలని, పంటలు భాగా పండాలని కోరుకుంటున్నట్లు మంత్రి మ ల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీగంగమ్మ తల్లిని, శ్రీకట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు సింగం అంజనేయులు, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, ఉపసర్పంచు వైద్యనాథ్, ఎంపిటిసి పి.నాగరాజు, ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు జి.గోపాల్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు జి.శ్రీని వాస్, మాజీ ఉపసర్పంచు నర్సింలు, మండల బిఆర్ఎస్ నాయకులు జి.మల్లేశ్‌గౌడ్, వి.మురళీగౌడ్, ఎన్.విష్ణుగౌడ్, అనిల్‌రెడ్డి, చిత్తగౌడ్, పలువురు గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అంతరించిపోతున్న కళలకు ప్రోత్సహం అందించడం హర్షణీయం

-నరహరి వశిష్ట జ్ఞాపకార్థం కళాకారులకు సన్మానం

-శ్రీకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కొడంగల్,ఏప్రిల్ 16ప్రభాతవార్త

తండ్రి చనిపోయినా వారి అభిరుచులు,ఆలోచనలను,ఆశయాల కోసం తపన పడేవారు చాలా అరుదు,అలాంటి అరుదైన కుటుంబాల్లో కొడంగల్ పట్టణానికి చెందిన నరహరి వశిష్ట కుమారులు.పట్టణానికి చెందిన కీర్తిశేషులు నరహరి వశిష్ట వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యా యులు, కళాభిమాని,శారదా లలితా కళానికేతన్ అధ్యక్షులుగా, భజనలు,జానపద కళలు అంటే వారికి నర నరాల్లో అభిమానం ఉండేది.నరహరి వశిష్ట రెండవ వర్ధంతి సందర్భ ంగా తన తండ్రి అభిరుచులను అమలు చేస్తు వారి ఆత్మకు శాంతి చేకూరాలనే అలోచించారు కుమారులు.ఇందుకుగాను శనివారం రాత్రి పట్టణంలోని శ్రీకేశవస్వామి లయంలో పట్టనానికి చెందిన ఆలయాల భజన మండలి సభ్యులు,రేగడిమైలారం,కర్నాటకలోని విఠలాపూర్ తదితర గ్రామాల ఆలయాల అధ్యాత్మిక,భజన మండలిల 70మందికి పైగా సభ్యులకు దివంగత నరహరి వశిష్ట కుమారులు శ్రీహరి వశిష్ట,మురహరి వశిష్ట,ఎన్ఆర్ఐ హరిప్రసాద్ వారి కుటుంబ సభ్యు లు అభిలాష్,భవాని కృష్ణలు శాలువాలతో కళాకారులను సన్మానిం చారు.అంతకుముందు ఆలయంలో అర్చకులు అక్కి శ్రీనివాసమూర్తి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భజన మండలి భక్తులు భక్తి గేయాలు అలపించారు. కార్యక్రమంలో పటేల్ రాంరెడ్డి,కోట్రికె లక్ష్మీనారాయణ గుప్త, దామోదర్‌రెడ్డి,పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, కట్కం వెంకటేష్,నగేష్,డాక్టర్ నాగిరెడ్డి, వెంకటేష్,విశ్రాంత జీహెచ్ఎం శీలాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో ఆడబిడ్డనుకన్న తల్లికి కానుక

ఝరాసంగం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: ఆడపిల్లను కన్న తల్లికి సర్పంచ్ చిరుకానుక అందిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.ఆడపిల్లను కంటే అన్నికష్టాలే అన్న ఆలోచనల నుంచి ప్రతి కుటుంబం బయటకు రావాలన్న లక్ష్యంతో సర్పంచ్ పథకాన్ని గ్రామంలో అమలు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండలంలోని మేదపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన పరమేశ్వర్ పాటిల్ తన హయాంలో గ్రామంలో మంచి జరగాలన్న లక్ష్యంతో గ్రామానికి చెందిన మహిళలు (కులమతాలకు అతీతంగా అందరు) ఆడ బిడ్డకు జన్మనిస్తే తన వంతుగా ఆ పాపకు 1111 రూపాయలు, ఆడబిడ్డలను కన్న తల్లిదండ్రులకు ఒక కిలో మిఠాయి అందిస్తానని హామి చేసి అమలు చేస్తున్నారు. అయితే గ్రామానికి చెందిన ఆడపడుచు బోయిన రాణెమ్మ ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ఆస్పత్రికి చేరుకుని తన హామిలో భాగంగా 1111 రూపా యలను, కిలో మిఠాయిని అందించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు అందచేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు గఫార్‌సాబ్, కిష్టయ్య, రేషన్, ఎగ్బాల్, సుధాకర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

రెస్టారెంట్‌ను ప్రారంభించిన మంత్రి హరీష్‌రావు

వర్గల్,ఏప్రిల్ 16 ప్రభాతవార్త

హైదరాబాద్ నుండి సుమారు వంద కిలోమీటర్ల వరకు అభివృద్ధి జరిగిందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. అదివారం మండల పనిధిలోని గౌరారం రాజీవ్ రహదా రిపై మీనాక్షి ట్రైన్ రెస్టారెంటు, రాజరాజేశ్వరి చేనేత పోచంపల్లి వస్త్రాలయంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలకు, పర్యాటకులకు అందుబాటులో నూతన హంగులు, సకల సౌకర్యాలతో ఇలాంటి రెస్టారెంట్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, రాష్ట్ర అటవి అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి,గజ్వేల్ ప్రజ్ఞా పూర్ మున్సిపాల్ చైర్మన్ రాజామౌళి, వంటిమామిడి ఏఎంసీ చైర్మన్ జహంగీర్, జడ్పీటీసీ బాలు యాదవ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యేతో కలిసి రండి

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తాం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

మొయినాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : స్థానికంగా అభివృద్ధిపనులు, కావాలంటే ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి వస్తే, నిధులు మంజూ రుచేస్తామని, తెలంగాణ మొదటి పంచాయితిరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు,బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో రోడ్లు, వంతేనల నిర్మాణాలను విరివిగా చేపట్టి, ప్రజలకు విశాలమైన రోడ్లను వేస్తుందన్నారు, నూతన రోడ్ల నిర్మాణాలతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భూమి విలువలు అమాంతరంగా పెరిగాయన్నారు, శనివారం రంగారెడ్డిజిల్లా, మొయినాబాద్ మండలంలోని పలుగ్రామాల్లో అభివృద్ధపనులకు శంకుస్థాపన కార్యాక్రమానికి ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు, చేవెళ్ల ఎంపీ, గడ్డం రంజిత్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మేల్యే కాలే యాదయ్య, జెడ్పిచైర్మెన్ అనిత, తధితరులు పాల్గోని మంత్రితో పాటు పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో పాల్గోన్నారు, మండలంలోని అజీజ్‌నగర్ గ్రామం నుంచి నాగిరెడ్డిగూడ మీదుగా బాకారం వరకు 13 కోట్లతో బీటి రోడ్డు, నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, అదేవిధంగా చిన్నమంగళారం గ్రామం గోపులారం గ్రామాల మధ్య ఉన్న ఈ మూసి వాగుపై వంతెన నిర్మాణానానికి ఐదు కోట్లతో శంకుస్థాపనచేశారు, నక్కల పల్లి హైతాబాద్ గ్రామాలకు మధ్య ఈసీ వాగు పై వంతెన నిర్మాణం కోసం ఐదు కోట్లతో, శంకుస్థాపన మంత్రి, చేతులమీదుగా శంకుస్థాపన వేశారు, ఎమ్మేల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలను పలు అభివృద్ధిపనులను అదగగానే సంతోషంతో మా నియోజకవర్గానికి వచ్చి అభివృద్ధిలో బాగస్వాములు అయినందుకు ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు, ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల అసెంబ్లి హైద్రాబాద్‌కు అనుకోని ఉండడంతో అభివృద్ధిపనులు ఎంతో అవసరమున్నాయని మంత్రి దృష్టికి వెళ్లగానే వెంటనే స్పందించి, నియోజకవర్గ అభివృద్ధికి ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల అభివృద్ధికోసం పనిచేస్తుందని, గత పాలకులు ప్రజలకు అవసరైన పనులను చేయకుండా ప్రజా దనాన్ని దుర్వినియోగం చేశారని, కాని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందంజలో ఉందన్నారు, బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డు, వంతెన నిర్మానాలను చేపట్టడంతో రాష్ట్రవ్యాప్తంగా భూముల విలువ పెరిగిందన్నారు, బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మొయినాబాద్‌లో భూముల విలువ అమాంతరంగా

మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీ రంజిత్ రెడ్డి, స్థానిక ఎమ్మేల్యే కాలే యాదయ్య, మాజి ఎమ్మేల్యే రత్నం, తధితర నాయకులు

పెరిగిందన్నారు, స్థానికులకు అభివృద్ధి కావాలంటే, ప్రజా ప్రతినిధులు, నాయకులు స్థానిక ఎమ్మేల్యేతో కలిసివస్తే నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు, దేశంలో ఏక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రం ప్రజా సంక్షేమ పథకాలను తీసుకోచ్చిందని, ముఖ్యమంత్రి కేసిఆర్ తీసుకోచ్చిన సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుకసంతోషాలతో ఉన్నారన్నారు, రైతు బంధు, రైతు భీమ, కళ్యాణలక్ష్మి, ఆసరా ఫించెన్‌లు, సీఎం రీలీఫ్‌ఫండ్ లాంటి అద్భుతమైన పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకోచ్చిందన్నారు, పలుగ్రామాలను సందర్శించి పలువురితో బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు వస్తున్నాయ అని అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మేల్యే రత్నం, జెడ్పిటీసీ కాలే శ్రీకాంత్, ఎంపీపీ నక్షత్రం జేవంత్, మాజి జెడ్పిటీసీ కోంపల్లి అనంతరెడ్డి, తహశీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడివో సంధ్య, పిఆర్‌డి ఈ విజయ్ కుమార్, అజీజ్‌నగర్ గ్రామ సర్పంచ్ సంధ్య, ఎంపీటీసి సుజాత, చిన్నమంగళారం సర్పంచ్ జి, సుకన్య, ఎంపీటీసి బట్టుమల్లేష్, నక్కల పల్లి సర్పంచ్ స్వప్న ఎంపీటీసీ రవీందర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యాక్షుడు గునుగూర్తి జేవంత్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కోట్ల నర్రోత్తం రెడ్డి, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు మంజూల రవియాదవ్, మోత్కూపల్లి సర్పంచ్ రత్నం, టీఆర్ఎస్ మండల యువనాయకులు, పూసల పరమేష్, మోత్కూపల్లి, కిరణ్, సునీల్ తధితరులు పాల్గోన్నారు,

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం అదుర్స్

కొడంగల్,ఏప్రిల్ 16ప్రభాతవార్త

కొడంగల్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం అదుర్స్ అనిపించింది.బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,మహబుబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సీఎం కేసీఆర్ గత 9 ఏళ్ళుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోను అమలు కావడం లేదన్నారు.ఓ పక్క అభివృద్ధి,మరో పక్క సంక్షేమ పథకాలను అమలు చేస్తు దేశంలోనే తెలంగాణా రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు.గతంలో గ్రామాల్లో రోడ్లు,విద్యుత్, తాగునీటి సమస్యతో ప్రజలు సతమతమైయ్యేదని,అలాంటిది ప్రస్తుత టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో గ్రామాల్లో రోడ్లు,మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిండం జరుగుతుందన్నారు.అంతేగాక రైతాంగానికి ఉచితంగా 24 గంటల కరెంట్, రైతుబంధు,రైతుభీమా పథకాలతో రైతులకు అండగా నిలిచిందన్నారు.మరోపక్క షాదీముబారక్,కళ్యాణలక్ష్మి,ఆసరా పింఛన్‌లు అందిస్తు పేద ప్రజలను అదుకోవడం జరుగుతుందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణాలో అనేక సంక్షేమ పథకాలను అందిస్తుండడంతో ఓర్వలేని ప్రతిపక్ష కాంగ్రేస్,బీజేపీ పార్టీలు ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు.అధికారంలోకి వస్తే రూ.2లక్షల రుణమాఫీ చేస్తామంటున్న కాంగ్రేస్ పార్టీ గతంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ చేపట్టిన హత్‌సే హాత్ జోడో యాత్ర ఓ బూటకమన్న ఎమ్మెల్యే తెలంగాణాలో కాంగ్రేస్ పార్టీ ఉనికి కోల్పోయిందని,ఆ పార్టీకి రానున్న ఎన్నికల్లో 15 సీట్లు వస్తే అదే గొప్ప అన్నారు.ఓ పక్క సీఎం నేనే అవుతా అంటూ రేవంత్‌రెడ్డి పగటి కలలు కంటున్నాడని,కాంగ్రేస్ పార్టీలో ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భట్టి విక్రమార్క లాంటి నాయకుల్లోనే సమన్వయం లేదన్నారు.గత 4 సంవత్సరాలుగా కొడంగల్ వైపు చూడని రేవంత్‌రెడ్డి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని వస్తాడని ఎద్దేవా చేశారు.కేవలం టీవీల్లో,పేపర్లలో ఫోజులిస్తు ప్రజలను మభ్యపెట్టేందుకు పనికి వస్తాడని ఆరోపించారు.తనకు కార్యకర్తలే బలం బలగమని ఎమ్మెల్యేగా 4 ఏళ్ళ కాలంలో ప్రజల మద్యనే ఉంటూ గ్రామాల్లో రోడ్లు,తాగునీరు,విద్యుత్,ప్రజా సమస్యలకే అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు.అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన తాను కావాలో అభివృద్ధిని పట్టించుకోని రేవంత్‌రెడ్డి కావాలో ఆలోచించుకోవాలన్నారు. రానున్న నెలల్లో అసంపూర్తిగా మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని హమీ ఇచ్చారు.సమావేశంలో మహబుబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కాంగ్రేస్,బీజేపీ పార్టీలే అడ్డంకిగా మారా యని ద్వజమెత్తారు.అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి అనేక పథకాలను అమలు చేస్తున్నారని,అందులో భాగంగా దళితుల ఆర్థిక పరిస్థితులను మెరుగు పరిచేందుకు దళిత బంధు పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని,ప్రతిపక్ష పార్టీల మాటలు ప్రజలు నమ్మవద్దని చెప్పారు.అంతకుముందు గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ప్రజా సమస్యలపై ప్రజలచే వినతిపత్రాలను ఎమ్మెల్యే స్వీకరించారు.సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నర్సిములు ముదిరాజ్,మాజీ జడ్పీటీసీ క్రిష్ణ,వెంకటయ్యగౌడ్, సిద్ధిలింగప్ప,ఎంట్ల మల్లయ్య,గోడల రాంరెడ్డి,సర్పంచ్‌లు సయ్యద్ అంజద్, వెంకట్‌రెడ్డి,గోవిందు,గుండప్ప,టీ.అనిత,సాయిలులతో పాటు నాదిరి నర్సిములు,ఖాసీం,రఘు,బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తస్మాత్... జాగ్రత్త..

- టీపీసీసీ రాష్ట్రష ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త) : రాజకీయ ఓనమాలు నేర్చుకున్న నాయకులు కన్న తల్లిలాంటి పార్టీని మోసం చేసి స్వార్థ రాజకీయాలతో ఇతర పార్టీలకు పోతున్నారని, అలాంటి దగుల్బాజీలను ఆ భగవంతుడు కూడ క్షేమించడు అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో ఆ పార్టీ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ సుదర్శన్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు వీర్లపల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కొంత మంది స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిని ఎవరు నమ్మి మోసపోవద్దని ఆయన కార్యకర్తలకు వివరించారు. నియోజకవర్గంలో దగుల్బాజీ వ్యవహారాలు చాలా జరుగుతున్నాయని, ఇలాంటి సమయంలోనే మనమంతా జాగ్రత్తగా ఉండాలని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం తథ్యమని ఆయన వివరించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలను, కార్యకర్తలను అడిగి తెలుసు కున్నారు.

మెడిసిన్, నర్సింగ్ విద్యార్థులకు ఆర్థిక సహాయం

సిద్ధిపేట రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : సిద్ధిపేట అర్బన్ మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి సౌమ్య నల్లొండ జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడిసిన్ చదువుతుంది. హాస్టల్ మెస్ కాలేజీ ఇతర ఖర్చుకు ప్రతి సంవత్సరం 50 వేల ఖర్చు అవుతుంది తండ్రి చనిపోవడం చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థికి మంత్రి హరీష్‌రావు అండగా నిలిచి రూ.50 వేల ఆర్థికసహాయం అదివారం క్యాంపు కార్యాలయంలో అందించారు. అలాగే నారాయణరావు పేట మండలం గుర్రాలగొంది గ్రామానికి చెందిన బెజగం మనిష ఇటీవలే తల్లిదండ్రులను కోల్పోయింది. మనిషి నర్సింగ్ ఖర్చుల నిమిత్తం రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మంత్రి సహాయంకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థులను అదుకోవడానికి తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని మంత్రి హరీష్‌రావు తెలిపారు. అమెరికాలో ఉంటున్న మంత్రి హరీష్‌రావు స్నేహితుడు కిరణ్ సహకారంతో మెడిసిన్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజనేయులు, ఎంపిటిసి హరీష్, నాయకులు ప్రశాంత్‌గౌడ్, మాజీ సర్పంచ్ కనకయ్య, బాబు తదితరులు ఉన్నారు.

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మైనంపల్లి హనుమంతరావు

మృతుడి కటుంబానికి ఎమ్మెల్యే మైనంపల్లి పరామర్శ

మెదక్ రూరల్,, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :

మెదక్ మండలం రాలిమడుగు గ్రామానికి చెందిన మెదక్ డిసిసిబి డైరెక్టర్ పిఎస్ఎస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి తండ్రి సిడిసి డైరెక్టర్ మాజీ సిద్ధరాంరెడ్డి ఇటీవల మృతి చెందిన విష యం తెలుసుకుని ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు రాయల మడుగు గ్రామానికి వచ్చి సిద్ధి రాంరెడ్డి మృతిపై సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వెంట ఎంఎస్ఎస్‌వో బసు విశాల్‌రాజ్ తదితరులు ఉన్నారు.

ఆర్ఎంపీలు హద్దులు దాటి వైద్యం అందిస్తే క్రిమిన్ కేసులు : ఎస్పీ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త

వికారాబాద్ జిల్లాలో ఆర్ఎంపీలు హద్దులు దాటి నకిలీ వైద్యం అందిస్తే క్రిమినల్ కేసుల నమోదుతో కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఐపీఎస్ హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతు ఆర్ఎంపీలు కేవలం ప్రధమ చికిత్స చేసి రోగులను,క్షతగాత్రులను డాక్టర్‌ల దగ్గరకు రెఫర్ చేయాల్సిన ఆర్ఎంపీ వైద్యులు వారే నేరుగా వైద్యం అందిం చడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా ఆర్ఎంపీ వైద్యులు నిరుపేదలు,గ్రామీణ ప్రజలు,నిరక్షరాస్యులే లక్ష్యంగా చేసుకొని వారికి వైద్యం అందించడం జరుగుతుందన్నారు.ఆర్ఎంపీ వైద్యులు తమ పరిధిలోని వైద్యం మాత్రమే చేయాలి తప్ప హద్దులు దాటి వైద్యం చేసినట్లు అయితే వారిపైగా కఠిన చర్య లు తీసుకోవడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ప్రజలు నకిలీ వైద్యం అందించే వారి పట్ల,అలాగే ఆర్ఎంపీ వైద్యుల పట్ల అవగాహన పెంచుకోవాలని,తమకు చికిత్స చేయడానికి ఆ వైద్యులు అర్హులా..కాదా.. అనే విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ఏమి తెల్సుకోకుండా నకిలీ వైద్యం ద్వారా చికిత్స చేసుకోవద్దని సూచించారు.నకిలీ వైద్యం వల్ల జరిగే కార్యకలాపాల వల్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు రావడం జరుగుతుందన్నారు.ఇందుకుగాను నకిలీ వైద్యం అందించే వారిపై క్రిమినల్ కేసుల నమోదుతో కఠిన చర్యలు తీసుకవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.తమ ప్రాంతాల్లో ఎవరైనా నకిలీ వైద్యులు గాని తమ పరిధి దాటి వైద్యం అందించే ఆర్ఎంపీ వైద్యులు ఉన్నచో పోలీసు అధికారులకు గాని డైల్ 100కు గాని సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

-ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్,ఏప్రిల్ 16ప్రభాతవార్త

ముస్లిం,మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రెడ్డిబసిరెడ్డి ఫంక్షన్‌హాల్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌లు హాజరైయ్యారు.ఎమ్మెల్యే,ఎంపీపీలను ముస్లిం సోదరులు సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ముఖ్య మంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల పండుగలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా హిందువులకు బతుకమ్మ చీరలు,క్రిష్టియన్‌లకు క్రిస్మస్ కానుక,ముస్లింలకు రంజాన్ తోఫా ఇఫ్తార్ తదితర కార్యక్రమా లతో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలతో అల్లా ను ప్రార్థించడం జరుగుతుందన్నారు.రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అనందోత్సవాల మద్య జరుపుకోవా లన్నా రు. కార్యక్రమంలో తహశీల్దార్ బుచ్చయ్య, రెవెన్యూ సిబ్బంది, ముస్లిం నాయకులు అబ్దుల్ వాహెబ్,బాబర్, పీఏసీఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి,పర్సాపూర్ సర్పంచ్ సయ్యద్ అంజద్,బీఆర్ఎస్ నాయకులు నవాజోద్దిన్,మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం.గౌసన్,మాజీ సర్పంచ్ రమేష్‌బాబు, మసీదుల ఇమాం